
B9 NEWS
నిజం - మా ఇజం

మన.. ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం...



PUBLISHED FROM: Telangana & Andhrapradesh | సంపుటి : 01 | సంచిక : 275 | మంగళవారం | 03-11-2026 | ఎడిటర్ : పులిజ్వాల చంద్రకాంత్ | పేజీలు : 08 | వెల : 05/-



29న భారీ బహిరంగ సభ

నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర..

- కేటీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ బస్సు యాత్రకు సన్నాహాలు
- మేడిగడ్డ నుంచి గోదావరి బేసిన్ వరకు యాత్ర
- రైతుల సాగునీటి కష్టాలను ఎండగట్టడమే లక్ష్యం

మన ప్రజాపక్షం,హైదరాబాద్


బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బస్సుయాత్రకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. నవంబర్ 11 నుంచి 14వ తేదీ మధ్య రెండు రోజుల పాటు కేటీఆర్ బస్సు



పాదయాత్ర చేపట్టడం సిగ్గుచేటు..

భారత్ ఆర్థికవృద్ధి బలంగా ఉంది

పశ్చిమాసియా సంక్షోభంలోనూ- భారత్ ఆర్థికవృద్ధి బలంగా ఉంది: ప్రధాని మోదీ



మన ప్రజాపక్షం,ఢిల్లీ

పశ్చిమాసియాలో సంక్షోభం కొనసాగుతున్నప్పటికీ, భారత్ ఆర్థిక వృద్ధి బలంగా ముందుకు సాగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. నిరంతరాయంగా శిలాజ ఇంధనాలపై (ఫాసిల్ ఫ్యూయెల్స్) అతిగా ఆధారపడటం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోందని వ్యాఖ్యానించారు. ఇంధన భద్రత భవిష్యత్తు అంతా క్లీన్ ఎనర్జీలోనే (స్వచ్ఛ ఇంధనం) దాగి ఉందని ఆయన స్పష్టం చేశారు. దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 'భారత్ రెనివబుల్ ఎనర్జీ సమిట్ అండ్ ఎక్స్‌పో (దీ=జూజు) 2026' సదస్సును ప్రారంభించిన అనంతరం మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ సంక్షోభాలు ప్రతి దేశానికి ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చాయని మోదీ అన్నారు. ఇంధన భద్రతకు ఆర్థిక స్థిరత్వంతో ఉన్న బలమైన సంబంధాన్ని ఆయన గుర్తుచేశారు. ఫాసిల్ ఫ్యూయెల్స్ నిల్వలు కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పరిమితంగా ఉన్నాయని, అయితే పునరుత్పాదక ఇంధన వనరుల సామర్థ్యానికి అంతులేదని



మంత్రి పదవి ఇవ్వలేదు.. నిధులూ రావడం లేదు..

రేవంత్ ప్రభుత్వంపై రాజగోపాల్‌రెడ్డి ఆగ్రహం

- మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని రాజగోపాల్‌రెడ్డి ఆవేదన
- సీఎం, డిప్యూటీ సీఎంను కలిసినా నిధులు రావడం లేదని విమర్శ
- నిధుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేలాగా పోరాడాల్సి వస్తోందని వ్యాఖ్య
- బిల్లులు చెల్లించక రోడ్డు పనులు నిలిచిపోతున్నాయని ఆరోపణ
- అభివృద్ధి జరగకపోతే ఎమ్మెల్యే పదవిని వదులుకుంటానని ప్రకటన

మన ప్రజాపక్షం,హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్‌లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సొంత ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆవేదన వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి అడిగినా నియోజకవర్గానికి నిధులు రావడం లేదని వాపోయారు. అవసరమైతే ఎమ్మెల్యే పదవిని సైతం త్యాగం చేస్తానంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో మరోసారి చర్చకు దారితీశాయి.గట్టుప్పల్ మండలంలో పర్యటించిన సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవిపై మాట్లాడారు. పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని, అయినప్పటికీ మనసు చంపుకొని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలిసినా ప్రయోజనం

అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణం

- -పులివెందులలో 70 బూత్‌లలో ఏజెంట్లను తరిమేశారని ఆరోపణ
- -4 బూత్‌లలో రీపోలింగ్ పెట్టడం కంటితుడుపు చర్య అని విమర్శ
- -ఎన్నికల అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం



మన ప్రజాపక్షం,డెస్క్

రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తొత్తుగా మారిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అక్రమాలే ఇందుకు నిదర్శనమని ఆయన 'ఎక్స్' వేదికగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వ్యవస్థే అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణమని ఆయన మండిపడ్డారు.పులివెందులలో 80




భారంగా ఏఐ సేవల నిర్వహణ

- ఆదాయం కంటే నిర్వహణ వ్యయాలే అధికం
- గ్రోక్ వినియోగ పరిమితిపై ఓ యూజర్ ప్రశ్నకు స్పందన

కాంగ్రెస్ తెలంగాణను ఏటీఎంగా మార్చుకుంది

- తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి: అమిత్ షా
- తెలంగాణను కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుందని ఆరోపణ
- 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని వ్యాఖ్య
- ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదని విమర్శ
- ఈవీఎంలపై రాహుల్ గాంధీ వైఖరిని ప్రశ్నించిన షా
- తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా



మన ప్రజాపక్షం,హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని, రాష్ట్రాన్ని ఏటీఎంగా మార్చుకుని 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీకి ఈ ట్యాక్స్ వెళు

తోందని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిందని, ఆ పార్టీ వెంటిలేటర్‌పై ఉందని విమర్శించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్‌ను కాపాడలేరని అన్నారు. తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన బీజేపీ మహా

జాయింట్ సర్వేను స్వయంగా పర్యవేక్షిస్తా

సచివాలయంలో రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు, సర్వే, సెటిల్‌మెంట్ అధికారులతో మంత్రి సమీక్ష చేశారు. రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారాలపై చర్చించారు.



మన ప్రజాపక్షం,హైదరాబాద్

రాష్ట్రంలో రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సచివాలయంలో రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు, సర్వే, సెటిల్‌మెంట్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారాలు తీసుకురావడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.సరిహద్దు వివాదాల వల్ల సామాన్య ప్రజలు, రైతులు ఏమాత్రం నష్టపోకూడదని రెండు విభాగాలు పూర్తి సమన్వయంతో జాయింట్ సర్వేలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో ముందుకు సాగుతోందని తెలిపారు. భూ వివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని తేల్చిచెప్పారు. రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు సంయుక్తంగా

నడిపించేది సైన్యమే..

పాకిస్థాన్ విదేశాంగ విధానాన్ని నడిపించేది సైన్యమే..

ఓపెన్‌గా చెప్పేసిన మంత్రి ఖవాజా

పాకిస్థాన్ విదేశాంగ విధానంలో సైన్యం కీలక పాత్ర పోషిస్తోందన్న మంత్రి ఖవాజా

సైన్యం, ప్రభుత్వం అధికారాన్ని పంచుకుంటున్నాయని వ్యాఖ్య

పాలనా వ్యవస్థను హైబ్రిడ్ మోడల్‌గా అభివర్ణన

నిర్ణయాలు ఏకాభిప్రాయంతో జరుగుతాయని సమర్థన

అధికార పంపిణీ సమానంగా లేదని అంగీకారం



మన ప్రజాపక్షండెస్క్

పాకిస్థాన్‌లో విదేశాంగ విధాన నిర్ణయాల్లో సైన్యం కీలక పాత్ర పోషిస్తోందని ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ అంగీకరించారు. పౌర ప్రభుత్వం, సైనిక నాయకత్వం కలిసి అధికారాన్ని పంచుకుంటున్నాయని పేర్కొన్నారు. దేశంలో అమలవుతున్నది

All are Continues Second Page

29న భారీ బహిరంగ సభ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బస్సుయాత్రకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. నవంబర్ 11 నుంచి 14వ తేదీ మధ్య రెండు రోజుల పాటు కేటీఆర్ బస్సు యాత్ర చేపడతారని తెలిపారు. మేడిగడ్డ నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర, గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల మీదుగా సాగుతుందని వివరించారు. ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తూ, రైతుల ఇబ్బందులను ఆధారాలతో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు.మరోవైపు, తెలంగాణ ఉద్యమంలో చారిత్రక ఘట్టమైన దీక్షా దివస్‌ను పురస్కరించుకుని నవంబర్ 29న

ఓట్ చోరీ జరిగితే ఎలా గెలిచారు?

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఓట్ చోరీ ఆరోపణలపై భాజపా తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగితే రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి ఎలా గెలిచారని ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ప్రభావం ఉంటే కేరళలో కాంగ్రెస్ ఎలా విజయం సాధించిందని నిలదీశారు. కాంగ్రెస్ అబద్ధాలకు కేరాఫ్‌గా మారిందని విమర్శించారు.కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానం చెప్పేందుకే కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్‌కు వస్తున్నారని రాంచందర్ రావు తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై ప్రజలకు నమ్మకం పోయేలా చేయడం ప్రమాదకరమన్నారు. అలాంటి పరిస్థితులు దేశంలో అరాచకానికి దారితీస్తాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వైఖరిని ప్రజలకు వివరించేందుకే అమిత్ షా పర్యటన చేపడుతున్నారని చెప్పారు.అమిత్ షా పాదయాత్రకు లక్ష మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉందని రాంచందర్ రావు వెల్లడించారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి

పాదయాత్ర చేపట్టడం సిగ్గుచేటు..

మొదటి పేజీ తరువాయి

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటనతో తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు ఒరిగిందేమీ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అమిత్‌షా.. హైదరాబాద్‌కు వచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్ర చేపట్టడం సిగ్గు చేటని ఓ ప్రకటనలో మండిపడ్డారు. ఇక్కడికి వచ్చి పాదయాత్రలు చేయడం కాదని, ముందుగా రాష్ట్రానికి ఇచ్చిన హామీలు, విభజన హామీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారు? తెలంగాణకు రావాల్సిన నిధుల్లో ఎన్ని విడుదల చేశారు? కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ వంటి హామీల పరిస్థితి ఏమైంది? తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హోదా విషయంలో కేంద్రం వైఖరి ఏమిటి? తెలంగాణకు రావాల్సిన పన్నుల వాటా, కేంద్ర గ్రాంట్ల విషయంలో రాష్ట్రానికి న్యాయం చేశారా? యువతకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారు? రైతులకు ఏం చేశారు?' అంటూ అమిత్‌షాను నిలదీశారు. తెలంగాణకు కేంద్రం చేసిన మేలుపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.బీజేపీకి నిజంగా ప్రజాస్వామ్యంపై నమ్మకముంటే ఓట్ చోరీపై కాంగ్రెస్ లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడు తెలంగాణ గుర్తుకు రావడం, ఎన్నికలు పూర్తయ్యాక రాష్ట్ర సమస్యలను పట్టించుకోకపోవడం బీజేపీకి అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. కాగా, హైదరాబాద్ పర్యటనకు వచ్చిన అమిత్‌షా.. విభజన హామీల అమలుపై ఎందుకు మాట్లాడలేదంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను విమర్శించడానికే ఆయన హైదరాబాద్ పర్యటనను పరిమితం చేసుకున్నారని ఓ ప్రకటనలో మండిపడ్డారు. అమిత్‌షా హైదరాబాద్ పర్యటన పేలవంగా సాగిందన్నారు. మణిపూర్ అల్లర్ల గురించి మాట్లాడని అమిత్‌షా.. గల్లీ రాజకీయాలను చేస్తున్నారని, ఆయన హోంమంత్రా... లేక గల్లీ మంత్రా అని నిలదీశారు. హైదరాబాద్‌లో అమిత్‌షా ర్యాలీకి స్పందన లేదని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. ఆయన స్పీచ్‌కు బీజేపీ కార్యకర్తలు కూడా స్పందించలేదని చెప్పారు. బీజేపీని ఎప్పటికీ తెలంగాణలో అడుగు పెట్టనివ్వబోమన్న ఏడో గ్యారెంటీని రేవంత్‌రెడ్డి అమలు చేసి చూపించనున్నారని వ్యాఖ్యానించారు. అమిత్ షా పాదయాత్ర చేపట్టడం హాస్యాస్పదంగా ఉందని.. అది వృథా ప్రయాసేనని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు.



నడిపించేది సైన్యమే..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ పల్స్,డెస్క్

పాకిస్థాన్‌లో విదేశాంగ విధాన నిర్ణయాల్లో సైన్యం కీలక పాత్ర పోషిస్తోందని ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ అంగీకరించారు. పౌర ప్రభుత్వం, సైనిక నాయకత్వం కలిసి అధికారాన్ని పంచుకుంటున్నాయని పేర్కొన్నారు. దేశంలో అమలవుతున్నది సంప్రదాయ ప్రజాస్వామ్య పాలన కాదని, ఇది ఒక 'హైబ్రిడ్ వ్యవస్థ' అని వివరించారు.బ్రిటిష్-అమెరికన్ జర్నలిస్ట్ మెహ్దీ హసన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌లో సైన్యాధిపతి అసిమ్ మునీర్‌కు ప్రభుత్వ పెద్దల కంటే ఎక్కువ అధికారం ఉందా? అన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. సైన్యం, పౌర నాయకత్వం మధ్య నిర్ణయాలు ఏకాభిప్రాయంతో జరుగుతాయని చెప్పారు. అయితే అధికార పంపిణీ సమానంగా లేదని కూడా అంగీకరించారు.దేశంలో సైన్యం పాత్రను ప్రస్తావిస్తూ.. గతంలో సైనిక పాలకుల కారణంగా ఈ వ్యవస్థ మరింత స్పష్టంగా కనిపించిందని ఆసిఫ్ అన్నారు. అమెరికాలోనూ ప్రభుత్వ నిర్ణయాల వెనుక 'డీప్ స్టేట్' ఉందని వ్యాఖ్యానించారు. అయితే పాకిస్థాన్‌లో ప్రస్తుతం సైనిక పాలన లేదని, సైన్యం ఎన్నికైన ప్రభుత్వానికి సహకరిస్తోందని ఆయన గతంలోనూ పలుమార్లు సమర్థించారు. 2025లో అరబ్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ ఆసిఫ్ పాకిస్థాన్ పాలనా విధానాన్ని 'హైబ్రిడ్ మోడల్'గా అభివర్ణించారు. సైనిక, పౌర నాయకత్వం కలిసి అధికారాన్ని నిర్వహిస్తున్నాయని, ఆర్థిక, పాలనా సమస్యల నుంచి దేశం బయటపడే వరకు ఈ విధానం అవసరమని పేర్కొన్నారు. సైన్యం, ప్రభుత్వం కలిసి పనిచేయడానికి ప్రత్యేక పెట్టుబడుల ప్రోత్సాహక మండలి వంటి ఉమ్మడి వేదికలు ఉన్నాయని వివరించారు. పాకిస్థాన్‌లో సైన్యం రాజకీయాలు, భద్రత, విదేశాంగ విధానాలపై దశాబ్దాలుగా ప్రభావం చూపుతోంది.

భారంగా ఏఐ సేవల

నిర్వహణ

మొదటి పేజీ తరువాయి

న్యూయార్క్, నవంబర్ 2: కృత్రిమ మేధపై పోటాపోటీగా రూ.లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టిన అంతర్జాతీయ టెక్నాలజీ సంస్థలు.. ఇప్పుడు నిర్వహణ భారంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో పడ్డాయి. ఈ తరుణంలో ప్రపంచ కుబేరుడు, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ 'ఏఐ' విషయంలో ఉన్న వాస్తవాన్ని అంగీకరించారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన 'ఎస్ఐ' (గతంలో ఏఐ) గ్రోక్ బాట్ (స్వతంత్రంగా పనిచేసుకుపోయే ఏఐ ఏజెంట్) వినియోగంపై యూజర్లకు వారం వారీ గరిష్ఠ పరిమితులు విధించింది. ఈ పరిమితి నాలుగు రోజులకే పూర్తయిపోతుండడంతో, ముందుగానే రీసెట్ చేయాలని ఓ యూజర్ ఎక్స్‌పై చేసిన పోస్టులో కోరాడు. దీనికి ఎలాన్ మస్క్ స్పందిస్తూ.. "గ్రోక్ బాట్ నిర్వహణకు అవుతున్న ఖర్చులు.. వస్తున్న ఆదాయంతో పోలిస్తే భరించలేనంత అధికంగా ఉన్నాయి"అని బదులిచ్చారు. గ్రోక్ బాట్ సంక్లిష్టమైన టాస్క్‌లను సైతం ఇతర ఏఐ సిస్టమ్‌లతో సమన్వయం చేసుకుని నిర్వహించ గలదు. ఇందుకోసం వనరులు అధికంగా ఖర్చవుతుంటాయి. అధిక కంప్యూటింగ్ సామర్థ్యం, జీపీయూల అవసరం ఉంటుంది. దీంతో నిర్వహణ వ్యయాలు భారీగా పెరిగిపోతున్నాయి.అయినప్పటికీ స్పేస్‌ఎక్స్ ఎక్స్‌ఏఐ, మెటా, ఓపెన్ ఏఐ తదితర సంస్థలు ఏఐ ప్రాజెక్టులపై భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. ప్రస్తుతం నష్టాలు వస్తున్నా, భవిష్యత్తులో భారీ ఆదాయాన్ని సంపాదించుకోవచ్చన్నది వాటి అంచనా. కానీ, నిర్వహణ వ్యయాలు తడిసి మోపెడవుతుండడంతో ఇప్పుడు ఆ భారాన్ని తగ్గించుకోవడం ఎలా? అన్న దానిపై దృష్టి పెట్టినట్లు మస్క్ మాటలను చూస్తే అర్థమవుతోంది. అంతేకాదు, ఏఐ సేవలకు వస్తున్న అనూహ్య డిమాండ్‌ను ఇప్పటికిప్పుడు నగదుగా మార్చుకోవడం ఎంతో కష్టమో కూడా స్పష్టమవుతోంది. ధరలను పెంచడం లేదా వ్యయాలను తగ్గించుకోవడం లేదంటే వినియోగ పరిమితులు విధించడం వాటి ముందున్న మార్గాలుగా కనిపిస్తున్నాయి.

తెలంగాణను ఏటీఎంగా మార్చుకుంది

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని, రాష్ట్రాన్ని ఏటీఎంగా మార్చుకుని 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీకి ఈ ట్యాక్స్ వెళుతోందని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిందని, ఆ పార్టీ వెంటిలేటర్‌పై ఉందని విమర్శించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్‌ను కాపాడలేరని అన్నారు. తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన బీజేపీ మహా పాదయాత్ర ముగింపు సభలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.'లోకతంత్ర బచావో – అరాచకత హటావో' నినాదంతో తెలంగాణ బీజేపీ ఈ పాదయాత్రను నిర్వహించింది. బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ప్రారంభమైన యాత్ర అబిడ్స్ మీదుగా మోజంజాహీ మార్కెట్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న విమర్శలకు బీజేపీ ఇచ్చిన ప్రతివ్యూహంలో భాగంగా జరిగింది. ఈవీఎంలపై రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలపైనా అమిత్ షా స్పందించారు. ఈవీఎంల వల్లే ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయన్నది కాంగ్రెస్ వాదన అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచిందని ప్రశ్నించారు. కేరళం, హిమాచల్‌ప్రదేశ్‌లో ఆ పార్టీ విజయాలు ఎలా సాధ్యమయ్యాయని నిలదీశారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్నారని, ఆయన పాలనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని అన్నారు. మోదీ ఇచ్చిన హామీలు అమలయ్యాయని పేర్కొంటూ, తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు.దేశంలోని అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోల్పోతోందని అమిత్ షా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని కాపాడటం రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అంతకుముందు సోమవారం మధ్యాహ్నం అమిత్ షా బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సహా పలువురు పార్టీ నేతలు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి చార్మినార్ సమీపంలోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావుతో పాటు ఎంపీ రఘునందన్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకున్న అమిత్ షా అక్కడ భోజన విరామం తీసుకున్నారు. పార్టీ ముఖ్య నేతలతో పాటు పలువురు ప్రముఖులతోనూ సమావేశమయ్యారు. అనంతరం ప్రారంభమైన పాదయాత్రలో కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్,

జాయింట్ సర్వేను స్వయంగా పర్యవేక్షిస్తా

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్


రాష్ట్రంలో రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సచివాలయంలో రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు, సర్వే, సెటిల్‌మెంట్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారాలు తీసుకురావడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.సరిహద్దు వివాదాల వల్ల సామాన్య ప్రజలు, రైతులు ఏమాత్రం నష్టపోకూడదని రెండు విభాగాలు పూర్తి సమన్వయంతో జాయింట్ సర్వేలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో ముందుకు సాగుతోందని తెలిపారు. భూ వివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని తేల్చిచెప్పారు. రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సర్వేలు చేపట్టాలని, ఆ సర్వేలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పద్ధతుల సాయంతో నిర్వహించి భూములకు స్పష్టమైన సరిహద్దులు గుర్తించాలని సూచించారు. జాయింట్? సర్వేతో శాశ్వత పరిష్కారం ఖమ్మం, వరంగల్, అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో ఎక్కువ మొత్తంలో అటవీ భూములు ఉన్నాయని కొన్ని దశాబ్దాలుగా రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాల మధ్య సరిహద్దు వివాదాలు ఉన్నాయని ప్రస్తావించారు. పట్టా భూములు, రెవెన్యూ, ఫారెస్ట్ భూముల మధ్య కూడా వివాదాలు ఉన్న దృష్ట్యా ఆయా అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని జాయింట్ సర్వేతో శాశ్వత పరిష్కారం చూపించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ పరిస్థితులను పరిశీలించి రికార్డులు, మ్యాపులు, సర్వే వివరాలు సమగ్రంగా సరిపోల్చి వివాదాలకు తావులేకుండా స్పష్టమైన హద్దులు నిర్ధారించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం ఈ సమస్యలను ఒక శాఖపై మరొక శాఖ బాధ్యతగా నెట్టివేసే ధోరణి విడనాడాలని, పరస్పర సమన్వయంతో పరిష్కార దిశగా అడుగులు

భారత్ ఆర్థికవృద్ధి బలంగా ఉంది

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ పల్స్,ఢిల్లీ

పశ్చిమాసియాలో సంక్షోభం కొనసాగుతున్నప్పటికీ, భారత్ ఆర్థిక వృద్ధి బలంగా ముందుకు సాగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. నిరంతరాయంగా శిలాజ ఇంధనాలపై (ఫాసిల్ ఫ్యూయెల్స్) అతిగా ఆధారపడటం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోందని వ్యాఖ్యానించారు. ఇంధన భద్రత భవిష్యత్తు అంతా క్లీన్ ఎనర్జీలోనే (స్వచ్ఛ ఇంధనం) దాగి ఉందని ఆయన స్పష్టం చేశారు. దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 'భారత్ రెనివబుల్ ఎనర్జీ సమిట్ అండ్ ఎక్స్‌పో (దీ=జూజు) 2026' సదస్సును ప్రారంభించిన అనంతరం మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ సంక్షోభాలు ప్రతి దేశానికి ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చాయని మోదీ అన్నారు. ఇంధన భద్రతకు ఆర్థిక స్థిరత్వంతో ఉన్న బలమైన సంబంధాన్ని ఆయన గుర్తుచేశారు. ఫాసిల్ ఫ్యూయెల్స్ నిల్వలు కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పరిమితంగా ఉన్నాయని, అయితే పునరుత్పాదక ఇంధన వనరుల సామర్థ్యానికి అంతులేదని వివరించారు. ప్రతి ప్రాంతం, ప్రతి దేశం కూడా సోలార్, విండ్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించుకునే అవకాశం ఉందని చెప్పారు.గత దశాబ్ద కాలంలో భారత్ సకాలంలో దేశీయంగా పెట్టుబడులు పెంచడం, పలు కీలక కార్యక్రమాల్ని అమలు చేయడం వల్ల అంతర్జాతీయ పరిణామాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై మరీ ఎక్కువగా పడకుండా అడ్డుకోగలిగామని ప్రధాని వివరించారు. ఇదే సమయంలో పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ సాధించిన పురోగతిని మోదీ వివరించారు. భారత స్వచ్ఛ ఇంధన రంగాన్ని కేవలం హైడ్రో, సోలార్, విండ్, న్యూక్లియర్ విద్యుత్ వనరులకే పరిమితం చేయట్లేదని, గ్రీన్ హైడ్రోజన్ రంగంలోనూ ముందడుగు వేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.మొత్తం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో సగానికిపైగా వాటాను నాన్ ఫాసిల్ ఇంధన వనరుల ద్వారా సాధించాలనే 'పారిస్ ఒప్పందం' లక్ష్యాన్ని నిర్దేశించిన సమయం కంటే ఐదేళ్ల ముందుగానే, అంటే 2025 నాటికే భారతదేశం విజయవంతంగా చేరుకుందని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం దేశ మొత్తం విద్యుత్ సామర్థ్యంలో ఈ శిలాజయేతర వనరుల వాటానే 50 శాతానికిపైగా ఉందని



పేర్కొన్నారు. 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని సాధించాలనే 'జూ్రా26' లక్ష్యం దిశగా భారత్ అడుగులు వేస్తూ- ఇప్పటికే దాదాపు 300 గిగావాట్ల మైలురాయిని చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. రానున్న 10-11 ఏళ్లలో దేశీయంగా మరో 500 గిగావాట్ల శిలాజయేతర విద్యుత్ సామర్థ్యాన్ని అదనంగా జోడించడమే భారతదేశ తదుపరి లక్ష్యమని మోదీ ఈ సందర్భంగా



ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్‌కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ మొత్తం 57 దరఖాస్తులు, వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చెన్నయ్య, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) పాండు, కలెక్టరేట్ పరిపాలనాధికారి (ఏఓ) చంద్రశేఖర్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి నిర్ణీత నిబంధనల మేరకు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని, ప్రజలకు సకాలంలో తగిన పరిష్కారం అందించేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నవంబర్ 4 నుంచి కొల్లాపూర్ నియోజకవర్గంలో మంత్రి జూపల్లి పర్యటన

మండల స్థాయి సమీక్ష సమావేశాలు.. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కొల్లాపూర్,మన ప్రజాపక్షం:
కొల్లాపూర్ నియోజకవర్గంలో ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకు పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వివిధ మండలాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నారు. నవంబర్ 4న ఉదయం 9 గంటల నుంచి కోడేరు మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. నవంబర్ 5న ఉదయం 9 గంటల నుంచి కొల్లాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరుగుతుంది.నవంబర్ 6న ఉదయం 8 గంటలకు కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చుక్కాయిపల్లి చెరువు వద్ద మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.అనంతరం ఉదయం 9 గంటలకు చిన్నంబావి మండలంలోని చిన్నంబావి జంక్షన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. తర్వాత ఉదయం 10 గంటల నుంచి చిన్నంబావి మండల కేంద్రంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్,మన ప్రజాపక్షం:
ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవ రావు, రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా ఆసుపత్రిలో పీఎం రహత్ పథకం అమలు తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జబ్బర్ ఖాన్, సత్యంలను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి చికిత్స విధానంపై కలెక్టర్ ఆరా

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం
:రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న పీఎం రహత్ పథకం ద్వారా సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పోలీసు, వైద్య అధికారులకు సూచించారు. ఈ పథకం కింద బాధితులకు అందుతున్న వైద్య చికిత్స, ఆసుపత్రి స్థాయిలో చేపడుతున్న నమోదు ప్రక్రియ, సంబంధిత వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి రోడ్డు ప్రమాదాల బాధ్యతలకు అందుతున్న చికిత్స విధానం, పథకం అమలు విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోడ్డు ప్రమాదాల కారణంగా గాయపడి చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన జబ్బర్ ఖాన్, కొల్లాపూర్ కల్వకోలు గ్రామానికి చెందిన సత్యంలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పరామర్శించారు.



వారి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరు, ఆసుపత్రిలో చేరిన వివరాలు, ప్రస్తుతం అందుతున్న వైద్య చికిత్స గురించి బాధితులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారికి అందిస్తున్న వైద్య సేవలపై ఆసుపత్రి వైద్యులు, సంబంధిత సిబ్బందితో కలెక్టర్ చర్చించారు. పీఎం రాహత్ పథకం కింద బాధితులకు అందుతున్న వైద్య సేవలకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. పథకం అమలులో భాగంగా బాధితుల వివరాలను పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియ సక్రమంగా జరుగుతోందా లేదా అనే అంశంపై ఆరా తీశారు.రోడ్డు ప్రమాద బాధితులు ఆసుపత్రికి వచ్చిన వెంటనే అవసరమైన వైద్య సహాయం అందించడంతో పాటు, పథకానికి సంబంధించిన నమోదు ప్రక్రియను కూడా ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాల్సిన అవసరాన్ని కలెక్టర్ పరిశీలన సందర్భంగా ప్రస్తావించారు.బాధితులకు అందించే వైద్య సేవల్లో నిర్లక్ష్యం ఉండకూడదని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చికిత్స అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన బాధితులకు సక్రమంగా అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రమాదం జరిగిన 24 గంటల్లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఆసుపత్రిలో చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని బాధితులకు 1.5 లక్షల రూపాయల వరకు చికిత్సకు అవసరమయ్యే ఖర్చును ప్రభుత్వమే అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.అంతకుమించి ఖర్చులు అయినా కూడా రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రోడ్డు ప్రమాద బాధితులకు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ పథకం ద్వారా 24 గంటల లోపల సంబంధిత ఆసుపత్రిలో చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుప్రియ, ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ అజీమ్, ఎన్ఐసి డిఆర్ఎం మధు, ఇతర వైద్యులు, పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

అధికారులకు సెలవులు రద్దు


క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలి

కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 24 గంటల కంట్రోల్ రూమ్ నంబర్ 98667- 56825

మురసు తుపాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
మురసు తుపాను ప్రభావంతో జిల్లాలో రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశించారు. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్, రెవెన్యూ అదనపు కలెక్టర్ చెన్నయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో వెబ్ ఎక్స్ ద్వారా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. తుఫాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో అధికారుల సెలవులను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, బలహీనమైన ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను



గుర్తించి అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ప్రతి మండలంలో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి ఆహారం, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రాంతాల్లో రాకపోకలను నిలిపివేయాలని, ప్రమాదకర ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అచ్చంపేట–శ్రీశైలం జాతీయ రహదారిపై రాళ్లు, చెట్లు విరిగిపడే ప్రమాదం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నల్లమల ఘాట్ రోడ్డులో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని చెంచు పెంటల్లో నివసించే ప్రజలకు కనీస సౌకర్యాలతో పాటు భోజన వసతి కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం, రహదారులపై చెట్లు కూలడం వంటి సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించేలా సిబ్బంది, యంత్రాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.రైతులు కోసిన వరి, పత్తి పంటలు వర్షాలకు తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.



పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున వర్షాలు, ఈదురుగాలులు వీచే సమయంలో వ్యవసాయ పనులకు వెళ్లవద్దని రైతులకు సూచించాలని పేర్కొన్నారు. అలాగే, వర్షాల పరిస్థితులు అనుకూలించే వరకు పర్యాటక ప్రాంతాలు, జలపాతాల సందర్శనను తాత్కాలికంగా నిలిపివేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే జిల్లా కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజలు అత్యవసర సహాయం కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 24 గంటల కంట్రోల్ రూమ్ నంబర్ 98667 56825 ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోరారు. వాతావరణ శాఖ, జిల్లా యంత్రాంగం జారీ చేసే సూచనలను ప్రజలు తప్పనిసరిగా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

చలి వాతావరణంలో ఆరోగ్యానికి రక్షణ కవచం.. ఈ చిట్కాలు పాటించండి!

చలికాలం వచ్చిందంటే చాలు, చాలా ఇళ్లలో దగ్గు, జలుబు, గొంతునొప్పి వంటి సమస్యలు మొదలవుతాయి. వాతావరణం చల్లబడగానే ఈ అనారోగ్యాలు ఎందుకు పెరుగుతాయనేది చాలా మందిలో ఉండే సందేహం. దీనికి కేవలం చలి మాత్రమే కారణం కాదని, పర్యావరణ, ప్రవర్తనావరమైన అంశాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయని ఆరోగ్య నిపుణులు వివరిస్తున్నారు.శీతాకాలంలో చలి కారణంగా ప్రజలు ఎక్కువ సమయం ఇళ్లకే పరిమితమవుతారు. కిటికీలు, తలుపులు మూసి ఉంచడంతో గాలి ప్రసరణ (వెంటిలేషన్) సరిగ్గా ఉండదు. దీంతో ఒకరి నుంచి ఒకరికి వైరస్‌లు, ముఖ్యంగా శ్వాసకోశ తుంపరల ద్వారా, చాలా వేగంగా వ్యాపిస్తాయి. రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది. ఒకేసారి పలు రకాల వైరస్‌లు వ్యాప్తిలో ఉండటం వల్ల, ఒక ఇన్ఫెక్షన్ నుంచి కోలుకున్నా మరో ఇన్ఫెక్షన్ బారినపడే అవకాశాలు ఉంటాయి.చలికాలంలో గాలిలో తేమ తగ్గి పొడిగా ఉంటుంది. ఈ పొడి గాలి మన ముక్కు, శ్వాసనాళాల్లోని రక్షణ పొరలను పొడిబారేలా చేస్తుంది. ఫలితంగా, ఫ్లూ, జలుబు వంటి వాటికి కారణమయ్యే వైరస్‌లు సులభంగా శరీరంలోకి ప్రవేశించి, ఇన్ఫెక్షన్‌కు దారితీస్తాయి. అంతేకాకుండా తక్కువ ఉష్ణోగ్రతల వద్ద ఈ వైరస్‌లు ఎక్కువ కాలం జీవించి ఉండగలవు. ఇది కూడా వ్యాప్తి అధికంగా ఉండటానికి ఒక ప్రధాన కారణం. మురికి చేతులతో ముఖాన్ని, ముక్కును తాకడం వల్ల కూడా వైరస్‌లు శరీరంలోకి ప్రవేశిస్తాయి.




నివారణకు ఏం చేయాలి?
ఈ సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం.
వెంటిలేషన్: వీలైనప్పుడల్లా కిటికీలు తెరిచి ఇంట్లో స్వచ్ఛమైన గాలి, వెలుతురు ప్రసరించేలా చూడాలి.
వ్యక్తిగత శుభ్రత: చేతులను సబ్బుతో కనీసం 20 సెకన్ల పాటు తరచుగా శుభ్రం చేసుకోవాలి.
మాస్కులు: రద్దీ ప్రదేశాలకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించడం వల్ల వైరస్ వ్యాప్తిని అరికట్టవచ్చు.
ఆహారం, నిద్ర: రోగనిరోధక శక్తిని పెంచే పౌష్టికాహారం తీసుకోవాలి. తగినంత నిద్ర పోవడం కూడా చాలా ముఖ్యం.
వ్యాక్సిన్: ఫ్లూ వంటి సమస్యల నుంచి రక్షణ కోసం వార్షిక ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవడం మంచిది.
సాధారణ లక్షణాలు ఉంటే ఈ జాగ్రత్తలు సరిపోతాయి. అయితే, తరచుగా అనారోగ్యానికి గురవుతున్నా లేదా లక్షణాలు తీవ్రంగా ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

పేదల కోసం దేనికైనా సిద్ధమే...బిఎస్పీ, సిపిఎం నాయకులు

బాండ్ పేపర్ రాసివ్వమన్న కలెక్టర్... సరేనన్న నాయకులు

చిరు వ్యాపారులకు ఒక న్యాయం...కాంగ్రెస్ పార్టీకి మరో న్యాయమా?

ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలపై అధికారుల మౌనం ఎందుకు?



నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కొల్లాపూర్ చౌరస్తాలో చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద మహిళలు బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళలు మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితులు, గ్రీన్ జోన్ అంశాలను దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో తమ చిరు వ్యాపారాలను కొల్లాపూర్ చౌరస్తాలో కొనసాగించేందుకు అనుమతించాలని కోరారు. అయితే అక్కడ వ్యాపారాలు కొనసాగించడం సాధ్యం కాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేయడంతో, ప్రస్తుతష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కనీసం రెండు నెలల సమయం ఐన ఇవ్వాలని నాయకులు కోరారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ బిఎస్పీ, సీపీఎం నాయకులు పర్సనల్ బాండ్ రాసిస్తే రెండు నెలల గడువు ఇస్తామని తెలిపారు. దీనికి అంగీకరించిన బిఎస్పీ, సీపీఎం నాయకులు పేద మహిళల జీవనోపాధి కోసం తాము పర్సనల్ బాండ్ రాసివ్వడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. అనంతరం నాయకులు పృథ్వీరాజ్, పొదిల రామయ్య మాట్లాడుతూ పేదలు జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారాలపై అధికారులు నోటీసులు జారీ చేస్తూ, ట్రాఫిక్ ఇబ్బందులు, అనధికార నిర్మాణాల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అదే ప్రభుత్వ స్థలాల్లో జరుగుతున్న ఇతర నిర్మాణాల విషయంలో మాత్రం అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ స్థలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అధికారులకు కనిపించడం లేదా అనీ మండిపడ్డారు.? నాగర్ కర్నూల్ పట్టణంలో ప్రభుత్వ స్థలంలో నిర్మించబడిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జిల్లా కలెక్టర్,ఆర్డీవో,తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లకు కనిపించడం లేదా అనీ ప్రశ్నించారు? పేద చిరు వ్యాపారులకు ఒక న్యాయం, అధికార కాంగ్రెస్ పార్టీకి మరో న్యాయమా? అని మాట్లాడారు. అదేవిధంగా కల్వకుర్తిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మించిన ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్‌లోని దుకాణాలను అధికార పార్టీ నాయకులకే కేటాయించిన అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుల్లోనూ నాగర్ కర్నూల్ పట్టణ పేదలకు అన్యాయం జరిగిందని గళమెత్తారు. నాగర్ కర్నూల్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుల విషయంలో నిరుపేద మహిళలకు, నిరాశ్రయులకు ప్రాధాన్యత ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులు, కౌన్సిలర్ల అనుచరులకే ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. గతంలో రూపొందించిన లబ్ధిదారుల జాబితానే తీసుకొని డ్రా పేరుతో పేదలను మోసం చేశారని విమర్శించారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.కొల్లాపూర్ చౌరస్తా గ్రీన్ జోన్ పరిధిలో ఉందని, గ్రీన్ జోన్‌లో పేదల జీవనోపాధికి అనుగుణంగా ప్రభుత్వమే షెడ్లు నిర్మించి ఇవ్వాల్సిన నిబంధనలు ఉన్నాయని నాయకులు కలెక్టర్‌కు గుర్తుచేశారు. గ్రీన్ జోన్ అంశంపై కలెక్టర్ చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. జిల్లా కలెక్టర్ అధికార పార్టీకి అనుకూలంగా కాకుండా ప్రజల పక్షాన, ముఖ్యంగా నిరుపేదల పక్షాన నిలబడాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం కేవలం వినతిపత్రాలు స్వీకరించే కార్యక్రమంగా కాకుండా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే వేదికగా మారాలని డిమాండ్ చేశారు. చివరిగా, జిల్లా కలెక్టర్ కోరిన విధంగానే పర్సనల్ బాండ్ రాసివ్వడానికి సిద్ధంగా ఉన్నామని, పేద మహిళల జీవనోపాధిని దెబ్బతీయకుండా రెండు నెలల పాటు వారి వ్యాపారాలను కొనసాగించేందుకు అవకాశం కల్పించాలని, వారి డబ్బాల జోలికి రావద్దని బిఎస్పీ, సీపీఎం నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్యతో పాటు కొల్లాపూర్ చౌరస్తాకు చెందిన మహిళా చిరు వ్యాపారులు పద్మ, శోభారాణి, శ్రావణి, రేణమ్మ, బాలిశ్వరమ్మ, గీత, ఉమాదేవి, లావణ్య, నిరంజన్, శివలీల, శేఖర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్,మన ప్రజాపక్షం:
ఉద్యోగులంతా విధి నిర్వహణతో పాటుగా తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్లో ఉద్యోగుల కోసం జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్లోని అధికారులు, ఉద్యోగులంతా వైద్య శిబిరంలో ఉచితంగా రక్త పరీక్షలు చేసుకునేలా చూడాలన్నారు. మనకు తెలియకుండానే మనలోపల ఎన్నో అనారోగ్య సమస్యలు ఉండే అవకాశం ఉందని, ముందుగానే పరీక్షలు చేసుకొని అనారోగ్య సమస్యలు తెలుసుకోవడం ద్వారా ఎంతో మేలు ఉంటుందన్నారు. తగిన మందులు, జాగ్రత్తలు, జీవనశైలిలో మార్పుల ద్వారా మంచి ఆరోగ్యకర జీవితాన్ని పొందవచ్చునని చెప్పారు. ఎవరూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని వివరించారు. ప్రతి రోజు శారీరక వ్యాయామాలు, యోగా చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు.కలెక్టరేట్ ఉద్యోగులంతా రక్త పరీక్షలు పూర్తి చేసుకునే వరకు వైద్య శిబిరం కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, అధికారులు సౌమ్య, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభలను విజయవంతం చేయాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేశ్య నాయక్ పిలుపు



అచ్చంపేట,మన ప్రజాపక్షం:అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని రైతు సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు దేశ్య నాయక్ జిల్లా ప్రజలకు, రైతులకు పిలుపునిచ్చారు.సోమవారం అచ్చంపేట పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో అఖిల భారత కిసాన్ సభ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా దేశ్య నాయక్ మాట్లాడుతూ.. నవంబర్ 15, 16, 17, 18 తేదీల్లో నల్లగొండ పట్టణంలో అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 15న లక్షలాది మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మికులు, కూలీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వెయ్యి మందికి పైగా రైతు ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొననున్నారని తెలిపారు.దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులు, రైతాంగ సంక్షోభం, వ్యవసాయ రంగ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. భారతదేశంలో అతిపెద్ద రైతు సంఘంగా అఖిల భారత కిసాన్ సభ రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర కలిగిన నల్లగొండ గడ్డపై అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు నిర్వహించడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా రైతాంగ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ మహాసభలు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వర్ధం సైదులు, ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఎస్. మల్లేష్, శంకర్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్,మన ప్రజాపక్షం:
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పురోగతి, పెండింగ్ ఫారం- 6,7,8 దరఖాస్తుల పరిష్కారం, ఇతర ఎన్నికల సంబంధిత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ నుంచి కలెక్టర్ భవేశ్ మిశ్రా, అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, తదితర అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఫారం-6, 7, 8 దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, ఎస్ఐఆర్‌లో తప్పుగా మ్యాపింగ్ అయిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అనర్హుల విషయంలో తగిన ఆధారాలతో రికార్డులు భద్రపరచాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను మొత్తం పారదర్శకంగా పూర్తి చేస్తామని వివరించారు.ఈ సమావేశంలో ఆర్డీవో దేవీదాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత

గ్రీవెన్స్ డేలో ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడిన జిల్లా ఎస్పీ డి.జానకి

ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి అధికారులకు ఎస్పీ ఆదేశం

మహబూబ్ నగర్, మన ప్రజాపక్షం:
ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ డి.జానకి నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను స్వయంగా పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు పోలీసు శాఖను మరింత చేరువ చేయడంతో పాటు, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎస్పీ గారు తెలిపారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని ఫిర్యాదులను స్వీకరించాలని సూచించారు.ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, చట్టపరిధిలో వేగంగా స్పందిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

నవంబర్ 6 చివరి గడువు.. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు కావాలి

జిల్లెల్ల రాములు,మాజీ సర్పంచ్



కల్వకుర్తి,మన ప్రజాపక్షం:
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియకు నవంబర్ 6 చివరి తేదీ కావడంతో, కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ నాయకులు ఓటరు నమోదు కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ అర్హులైన గ్రాడ్యుయేట్లను గుర్తించి, వీలైనంత ఎక్కువ మందిని ఓటర్లుగా నమోదు చేయించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పట్టభద్రుల ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకునేలా వారికి అవగాహన కల్పిస్తూ, ఓటరు నమోదు ప్రక్రియలో ఎవరూ వెనుకబడిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.ఓటరు నమోదు కోసం గడువు సమీపిస్తున్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, అర్హులైన పట్టభద్రులందరూ నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకునేలా కృషి చేయాలని జిల్లెల్ల రాములు పిలుపునిచ్చారు.



తెలంగాణ ఉద్యమకారుడి మృతి..

కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

జనగామ, మన ప్రజాపక్షం:
బచ్చన్నపేట మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బచ్చన్నపేట పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్ ఆత్మ హత్య చేసుకుని మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కుటుంబానికి అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు.



మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య


తెల్కపల్లి, మన ప్రజాపక్షం:
నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం పర్వతాపూర్‌లో విషాదం చోటుచేసుకుంది.కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైన శేఖర్ (28) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఏడేళ్ల క్రితం రాకొండకు చెందిన వరలక్ష్మితో ప్రేమ వివాహం చేసుకున్న శేఖర్ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు తెలకపల్లికి వెళ్తున్నానని ఇంటి నుంచి వెళ్ళాడు.అయితే చాలాసేపైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టగా తెలకపల్లి శివారులోని ఓ వెంచర్‌లో విగతజీవిగా కనిపించడంతో భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో పర్వతాపూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.



పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పిర్యాదు దారులతో మాట్లాడిన ఎస్పి నరసింహ

ప్రజా ఫిర్యాదులపై వేగంగా పోలీస్ సేవలు

సూర్యాపేట,మన ప్రజాపక్షం:
సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పోలీసు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ నరసింహ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వినతులను పరిశీలించారు. ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సేవలు, తక్షణ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.ప్రజా రక్షణ కోసం పోలీసు సిబ్బంది అనుక్షణం విధులు నిర్వర్తిస్తున్నారని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, సమస్యలు వచ్చినప్పుడు దాడులకు పాల్పడకుండా ఇరు వర్గాలు పెద్దల సమక్షంలో సామరస్యపూర్వకంగా, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.



అనుమతులు లేని బాణసంచా దుకాణాలను తొలగించాలి

తిరుమలగిరి,మన ప్రజాపక్షం:
తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద సూర్యాపేట, జనగాం, తొర్రూరు, వలిగొండ రోడ్డు పక్కన నెలకొల్పిన బాణాసంచా కేంద్రాలను తొలగించాలని కోరుతూ సోమవారం నాడు తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం అధికారి ఎంపీడీవోకు బి.వెంకటేశ్వర్లు, ఎస్ కే చాంద్ పాషా వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జనసంచారం ఉన్నచోట బాణసంచాలు విక్రయించవద్దని నిబంధనలు ఉన్నప్పటికీ ఎలాంటి అనుమతులు లేకుండా జనసంచారంతో పాటు బస్సులు నిలిపే చోట విక్రయించడం మూలంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు.అలాగే హోల్సేల్ విక్రయ కేంద్రాలు కూడా జనసంచారం ఉండే చోటనే నెలకొల్పారని వారన్నారు.వీరికి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీతో పాటు రెవిన్యూ,మున్సిపల్, పోలీస్ , ఫైర్ అధికారుల అనుమతి ఉంటేనే విక్రయించాలని అలాగే జనసంచారం లేని చోట ఈ షాపులు నెలకొల్పాలని వారు కోరారు.బాణసంచా దుకాణ యజమానులు అవన్నీ పట్టించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా జనసంచారం ఉన్న చోటనే షాపులు నెలకొల్పి విక్రయిస్తున్నారని వారు తెలిపారు. వీరిపై చర్య తీసుకోవాలని కోరారు.

గిరిజనుల సమస్యలను ప్రశ్నిస్తే కేసులు పెడతారా?

రాజు నాయక్‌పై కేసులు ఎత్తివేయాలి..గిరిజన డిక్లరేషన్ అమలు చేయాలి

సేవాలాల్ సేన, టీఆర్పీ పార్టీ నాయకుల డిమాండ్

నారాయణపేట, మన ప్రజాపక్షం:
గిరిజనుల సమస్యలను ప్రశ్నిస్తున్న రాజు నాయక్‌పై నమోదైన కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని, చేవెళ్ల వేదికగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గిరిజన డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని టీఆర్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం. శివ వీరారెడ్డి, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ హుస్సేన్ నాయక్ బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు బోదిగేల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గిరిజనుల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, అభివృద్ధి కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన గిరిజన గళం పోరుయాత్ర సమావేశంలో శివ వీరారెడ్డి మాట్లాడారు. 'తెలంగాణ యువగళం' ఛానల్ ద్వారా గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలను రాజు నాయక్ వెలుగులోకి తెస్తున్నారని తెలిపారు. గిరిజనుల సమస్యలను చట్టబద్ధంగా ప్రశ్నిస్తున్న వారిపై కేసులు నమోదు చేయడం ఏమిటని ప్రశ్నించారు. గిరిజనులపైనే గిరిజనులతో కేసులు పెట్టించడం



సరికాదన్నారు.ఎమ్మెల్యే పిఏ చిట్టెం మాధవరెడ్డిపై మట్టి, ఇసుక దోపిడీకి సంబంధించిన ఆరోపణలు, అనుచరులకు సంక్షేమ పథకాల కేటాయింపు, ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేయిస్తున్నారనే ఆరోపణలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఎమ్మెల్యే అందుబాటులో లేకపోతే ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందన్నారు. రాజు నాయక్‌పై నమోదైన కేసుల విషయమై గతంలోనే ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఇదిలా ఉండగా, సేవాలాల్ సేన ఆధ్వర్యంలో గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్న 'గిరిజన గళం- తండాలలో నిద్ర' కార్యక్రమంలో భాగంగా సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బాణావత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును విస్మరించిందని విమర్శించారు. చేవెళ్ల గిరిజన డిక్లరేషన్ కేవలం ఎన్నికల హామీగా మిగిలిపోకూడదని, అందులో పేర్కొన్న అంశాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా జనాభాలో ఏడు శాతం ఉన్న గిరిజనులకు రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యం కల్పించడం లేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనులను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని ఆరోపించారు. బంజారా భవన్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని కోరారు.రాజు నాయక్‌పై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడంతో పాటు గిరిజన డిక్లరేషన్‌ను అమలు చేయకపోతే డీజీపీ స్థాయి అధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామని, పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు రాజు రాథోడ్, శ్రీనివాస్ నాయక్, ప్రచార కార్యదర్శి తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తుపాను ఎఫెక్ట్.. సూర్యాపేట జిల్లాకు హై అలర్ట్

నేటి సాయంత్రం 4 నుంచి రేపు మధ్యాహ్నం వరకు ప్రయాణాలు బంద్ చేయాలి

గంటకు 80 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం

అధికారులతో కలెక్టర్ అత్యవసర వెబెక్స్ సమావేశం

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

సూర్యాపేట,మన ప్రజాపక్షం:
బంగాళాఖాతంలో ఏర్పడుతున్న తుపాను ప్రభావం సూర్యాపేట జిల్లాపై ఉండే అవకాశం ఉందని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. జిల్లాలో బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో పాటు క్షేత్రస్థాయి సిబ్బందితో కలెక్టర్ అత్యవసర వెబెక్స్ సమావేశం నిర్వహించారు. తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

గంటకు 80 కిలోమీటర్ల వేగంతో గాలులు

తుపాను ప్రభావంతో జిల్లాలో గాలుల వేగం క్రమంగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, అర్ధరాత్రి 55 నుంచి 65 కిలోమీటర్లు, మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని సమావేశంలో వివరించారు. తుపాను తీరం దాటే ప్రభావం జిల్లాపై పడే అవకాశం ఉన్నందున ముఖ్యంగా దక్షిణ, నైరుతి ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు.

సాయంత్రం 4 నుంచి ప్రయాణాలు వద్దు

తుపాను ప్రభావం నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ప్రయాణాలు చేయొద్దని కలెక్టర్ సూచించారు. సాయంత్రం 4 గంటల నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటల



వరకు ద్విచక్ర వాహనాలు, కార్లు, భారీ వాహనాల రాకపోకలను వీలైనంత వరకు నిలిపివేయాలన్నారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగులు, ప్రమాదకర నిర్మాణాల దగ్గర ఉండొద్దని హెచ్చరించారు. ఇళ్లలోని కిటికీలు, తలుపులు, రూఫ్ షీట్లు, బయట ఉన్న వదులుగా ఉండే వస్తువులను భద్రపరుచుకోవాలని సూచించారు.

లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా

లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు గ్రామాలు, బలహీనమైన భవనాలను గుర్తించి అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. గుడిసెలు, తాత్కాలిక షెడ్లలో నివసించే వారిని పక్కా భవనాలకు తరలించాలన్నారు. ప్రతి గ్రామంలో ఎత్తైన ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భవనాన్ని సురక్షిత ఆశ్రయ కేంద్రంగా గుర్తించాలని సూచించారు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వాగులు, వంకలు, బ్రిడ్జిలు, కాజ్‌వేలపై వరద ప్రవాహం ఉంటే రాకపోకలను నిలిపివేయాలని చెప్పారు.

స్కూళ్లకు ముందస్తు ఆదేశాలు

విద్యార్థుల భద్రత దృష్ట్యా మధ్యాహ్న భోజనం తర్వాత స్కూళ్లకు సెలవు ప్రకటించి పిల్లలను ఇళ్లకు పంపించాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు టీచర్లు కూడా ఇంటికి వెళ్లాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలను సురక్షితంగా ఇళ్లకు చేర్చాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు చెప్పారు. హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థులకు ఆహారం, తాగునీరు, రక్షణ కల్పించాలని ఆదేశించారు.

24 గంటలు అందుబాటులో అధికారులు

రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీరాజ్, వైద్య, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.రిజర్వాయర్లు, చెరువులు, కట్టలు, కాల్వల నీటిమట్టాలను ఇరిగేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాల న్నారు. విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. రోడ్లపై చెట్లు కూలినా, వరదలతో రాకపోకలకు అంతరాయం కలిగినా వెంటనే స్పందించేందుకు జేసీబీలు, ఇసుక బస్తాలు, ఇతర సామగ్రిని సిద్ధంగా ఉంచాలన్నారు. ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

గంట గంటకు పరిస్థితిపై నివేదిక

జిల్లాలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి కీలక శాఖ నుంచి ఒక అధికారిని కంట్రోల్ రూమ్‌లో 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలని సూచించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రతి గంటకు పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఫోన్ నెట్‌వర్క్, ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడితే పోలీస్ కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా సమాచారాన్ని జిల్లా కేంద్రానికి చేరవేయాలని సూచించారు. తుపాను వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, వెంకటరమణ, డీఈఓ శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ డిడి శ్రీనివాసరావు, డిఎస్ఓ మోహన్ బాబు, ఆర్టీవో పురుషోత్తం రెడ్డి, డిఐఈఓ సులోచన రాణి, ఆడిట్ ఆఫీసర్ శ్యామ్, డిటిడిఓ ఇరిగేషన్ ఫైర్ ఇతర సంబంధిత శాఖలు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ చేస్తోంది ఓటు చోరీ.. ప్రజాస్వామ్య ఖూనీ!

డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్
రాంలీలా మైదానంలో నిర్వహించిన నిరసన
కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు



జనగామ, మన ప్రజాపక్షం:
అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ), తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఇచ్చిన పిలుపు మేరకు న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ ఆధ్వర్యంలో జిల్లా నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణ, ప్రజల ఓటు హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమానికి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని, ఆ హక్కును పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల ఓటు హక్కుకు భంగం కలిగించే చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను, ఎన్నికల ప్రక్రియ పారదర్శకతను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. ప్రజల ఓటు హక్కుల పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. ఏఐసీసీ, టీపీసీసీ నాయకత్వం ఇచ్చిన పిలుపునకు స్పందించి జనగామ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఢిల్లీ నిరసన కార్యక్రమానికి తరలివచ్చి పాల్గొనడం అభినందనీయమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం టీపీసీసీ సభ్యులు, వైటీడీఏ మెంబర్ డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ మాట్లాడుతూ, ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనడం పార్టీ శ్రేణుల బాధ్యతగా భావించి జనగామ జిల్లా నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణ, ఓటు హక్కుల రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పోరాటంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయాలకు అనుగుణంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.

ప్రజావాణి అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజావాణిలో (221) దరఖాస్తుల స్వీకరణ
జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, మన ప్రజాపక్షం:
జిల్లాలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్‌షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను అధికారులు త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.అదే విధంగా పెండింగ్ లో గల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో మొత్తం (221) దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు.ప్రజావాణికి వచ్చిన కొన్నింటి దరఖాస్తుల వివరాల ప్రకారం రఘునాథపల్లి మండలం, నిడిగొండ గ్రామానికి చెందిన మల్ రెడ్డి నారాయణమ్మ, తనకు ఒక ఎకరం నాలుగు గుంటల భూమి ఉందని, టీఓబీలో ఆగి ఉందని, తమ వారసుల పేరు మీదకు విరాసత్ ఎక్కేటట్లు చేయగలరని విజ్ఞప్తి చేస్తూ అర్జీని సమర్పించారు. ఘనపూర్ (స్టేషన్) మండలం, ఇప్పగూడెం గ్రామానికి చెందిన కరాజుల ధర్మారెడ్డి, అక్రమంగా కొందరు తన భూమి ఆర్ఓఆర్ పట్టా చేసుకున్నారని, ఆ అక్రమ పట్టాలను రద్దు చేసి, రికార్డులో తమ పేరుకు సరిచేసి, పాస్ పుస్తకం ఇప్పించగలరని మనవి చేస్తూ దరఖాస్తు చేసుకున్నారు.జఫర్గడ్ మండలం, కూనూరు గ్రామానికి చెందిన రైతులు ఆకేరు చెక్ డ్యాం నుంచి పక్క గ్రామానికి చెందిన కొంత మంది అక్రమంగా మోటార్లు ఏర్పాటు చేసి, పైపులైన్ల ద్వారా నీటిని తరలించుకుంటూ ప్రజా నీటిని దుర్వినియోగం చేస్తున్నారని, అక్రమ మోటార్లు, పైపులైన్లు తొలగించి, ప్రజా వనరును పరిరక్షించి, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని విన్నవిస్తూ దరఖాస్తును సమర్పించారు.పాలకుర్తి మండలం, వావిలాల గ్రామానికి చెందిన పేరం మహేందర్, తమ ఇంటి స్థలం ప్రహారీ గోడకు ఆనుకొని పెద్ద చింత చెట్టు కలదని, చెట్టు కొమ్మలు మొత్తం ఇంటి స్థలంలోకి వంగి ఉందని, దీని వల్ల కోతుల బెడద ఎక్కువగా ఉందని, ఈ మేరకు చెట్టు కొమ్మలు తొలగించి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తును సమర్పించనైనది. జనగామ మండలం, శాతాపురం గ్రామానికి చెందిన పిట్టల వెంకటేష్, తన ఒక ఎకరం 22 గుంటల భూమికి 2012 వరకు పహాణి వచ్చిందని, ఇప్పుడు రావడం లేదని, పహాణి తిరిగి నమోదు చేయగలరని కోరుతూ దరఖాస్తును సమర్పించారు.ఈ ప్రజావాణిలో డీఆర్డీఓ భాస్కర్, సీపీఓ చినకోట్యా నాయక్, ఎస్ఈ ఎన్పీడీసీఎల్ సంపత్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





ఆలేరు మదర్ బాబా ఉర్సు ఉత్సవాలకు ఎమ్మెల్యే డాక్టర్ పల్లాకు ఆహ్వానం

జనగామ, మన ప్రజాపక్షం:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఈ నెల 6వ తేదీన ఘనంగా నిర్వహించనున్న హజ్రత్ మదర్ బాబా ఉర్సు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఉత్సవ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు హజ్రత్ మదర్ హుస్సేన్ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసి ఉర్సు ఉత్సవాల విశేషాలను వివరించి, వేడుకలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

నవంబర్ 6 చివరి గడువు.. అర్హులైన ప్రతి
గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు కావాలి
ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



జనగామ, మన ప్రజాపక్షం:
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియకు నవంబర్ 6 చివరి తేదీ కావడంతో, పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ నాయకులు ఓటరు నమోదు కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ అర్హులైన గ్రాడ్యుయేట్లను గుర్తించి, వీలైనంత ఎక్కువ మందిని ఓటర్లుగా నమోదు చేయించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పట్టభద్రుల ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకునేలా వారికి అవగాహన కల్పిస్తూ, ఓటరు నమోదు ప్రక్రియలో ఎవరూ వెనుకబడిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.ఓటరు నమోదు కోసం గడువు సమీపిస్తున్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, అర్హులైన పట్టభద్రులందరూ నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకునేలా కృషి చేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు.



నిరుపేద పిల్లలకు రెడీమేడ్ డ్రెస్సుల పంపిణీ

మానవత్వం చాటుకున్న 'వైట్ అండ్ వైట్' యజమాని మధు

జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ పట్టణంలోని గ్రేన్ మార్కెట్ నివాస పరిసర ప్రాంతాల్లో గుడిసెల్లో నివసించే నిరుపేద కుటుంబాల పిల్లలకు, బాలబాలికలకు 'వైట్ అండ్ వైట్' షోరూమ్ యజమాని గజ్జి మధు రెడీమేడ్ డ్రెస్సులు పంపిణీ చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ?ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ మరియు ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆశయాలకు అనుగుణంగా గజ్జి మధు నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. గతంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వయంగా బట్టలు కుట్టించి అందించిన ఆయన, నేడు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లోని నిరుపేద పిల్లలకు రెడీమేడ్ డ్రెస్సులు అందించి గొప్ప మనసు చాటుకున్నారని తెలిపారు. తాము సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని నిరుపేదలకు కేటాయించి, వారికి అండగా నిలుస్తున్న మధు గారి సేవా గుణం అందరికీ స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు.ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కోయాడ రవి, మోతే వెంకటయ్య, బొల్లం కనకరాజు, పిట్టల కృష్ణ, సిద్ధిరాల చందు, బింగి నరసింహులు, మంద సాయి, ఎండీ అఫ్రోజ్, ఎండీ పాషా, సాయి, విశ్వ తదితరులు పాల్గొన్నారు.



పట్టభద్రుల ఇంటికి వెళ్లి స్వయంగా ఓటు నమోదు చేయించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

జనగామ, మన ప్రజాపక్షం:
తొర్రూరు మండలం హరిపిరాల గ్రామంలో పలువురు పట్టభద్రుల ఇళ్లకు వెళ్లిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు ముగియనున్న నేపథ్యంలో స్వయంగా దగ్గరుండి ఆన్‌లైన్ ద్వారా ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేపించి పట్టభద్రులకు ఓటు యొక్క ప్రాముఖ్యత తెలియజేసి ప్రతీ ఒక్క గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి, కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పట్టభద్రులకు పిలుపు ఇచ్చిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కలెక్టర్ కప్.... జనగామ మండల స్థాయి క్రీడోత్సవాలు

జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ పట్టణం స్థానిక మినీ స్టేడియం ధర్మకంచలో జనగామ మండల స్థాయి కలెక్టర్ కప్ చెస్, టేబుల్ టెన్నిస్ 14 మరియు 17 సంవత్సరాల బాలబాలికల క్రీడా ఎంపికలు జరిగినవి. ఈ ఎంపికల్లో మండలం నల్గొండ నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు వివిధ పాఠశాలల నుండి పాల్గొన్నారు.ప్రారంభ సమావేశంలో జనగామ మండల విద్యాశాఖ అధికారి స్వర్గం ప్రకాశం మాట్లాడుతూ క్రీడలతో శారీరక అభివృద్ధితో పాటుగా మానసిక ఉల్లాసంగా ఉంటారని క్రీడల్లో పాల్గొనేవారు అన్నిట్లో రాణిస్తారని కాబట్టి క్రీడల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు పర్సెంట్ స్పోర్ట్స్ రిజర్వేషన్ను వినియోగించుకోవాలని కోరారు.ఈ క్రీడల్లో మండల స్థాయి నుంచి ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 12, 13 తేదీలలో జరిగే జిల్లా స్థాయి కలెక్టర్ కప్ క్రీడల్లో పాల్గొంటారు. ఈ క్రీడా పోటీల్లో ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, సుజేంద్రకర్ సీఆర్పీలు హరిత, వ్యాయామ దర్శకులు రవికుమార్, పద్మ, ఆడెపు శ్రీనివాస్, కుమార్, కిషన్, రమేష్, నీలా, మధు, హనుమంతరావు నాగరాజు, గుణవర్ధన్, సురేష్, రంజిత్, సురేందర్, రమేష్ మహేష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ చానళ్ల హక్కుల కోసం కదం తొక్కిన జర్నలిస్టులు.. ఐఅండ్‌పీఆర్ కార్యాలయం ముట్టడి!

అక్రెడిటేషన్ కార్డుల జారీలో అన్యాయం చేస్తున్నారంటూ ఆగ్రహం.. న్యాయబద్ధంగా కార్డులు ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్ పల్స్ న్యూస్,
నవంబర్ 02 (హైదరాబాద్):
కేబుల్ టీవీ న్యూస్ చానళ్ల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ తెలంగాణ కేబుల్ చానల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార భవన్ ఎదుట భారీ నిరసన చేపట్టారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన కేబుల్ చానళ్ల నిర్వాహకులు, జర్నలిస్టులు ఐఅండ్‌పీఆర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కమిషనర్ రావాలని డిమాండ్ చేస్తూ కొందరు ఆందోళనకారులు పోలీసుల వలయాన్ని దాటి కార్యాలయంలోకి వెళ్లి కమిషనర్ ఛాంబర్ ఎదుట బైఠాయించారు. అనంతరం పోలీసులు వారిని బలవంతంగా బయటకు తరలించారు.ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ.. ఐపీ చానళ్ల పేరుతో



కేబుల్ చానళ్లకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు నిరాకరించడం అన్యాయమని విమర్శించారు. గతంలో జిల్లాకు నాలుగు, రాష్ట్రస్థాయిలో 12 అక్రెడిటేషన్ కార్డులు ఉండగా, వాటిని సగానికి తగ్గించారని ఆరోపించారు. అక్రెడిటేషన్ల జారీలో అవకతవకలు జరిగాయని, అర్హులైన కేబుల్ చానళ్లకు కార్డులు ఇవ్వకుండా అనర్హులకు కేటాయించారని పేర్కొన్నారు.ప్రభుత్వ ప్రకటనలు, ఇతర రాయితీలు లేకపోవడంతో పాటు అక్రెడిటేషన్ కార్డులు కూడా అందకపోవడం వల్ల అనేక కేబుల్ చానళ్లు మూతపడే పరిస్థితి ఏర్పడిందని సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు.



జర్నలిస్టులకు 44 వేలకు పైగా అక్రెడిటేషన్లు ఇస్తున్నామని ప్రకటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. ఇప్పటివరకు ఎన్ని కార్డులు ఇచ్చారు, కేబుల్ చానళ్లకు ఎన్ని కేటాయించారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనుమతులతో నడుస్తున్న అన్ని కేబుల్ చానళ్లకు ఎలాంటి కొర్రీలు లేకుండా న్యాయబద్ధంగా అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ నిరసనలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, యర్రమిల్లి రామారావు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీసాగర్ తదితరులు పాల్గొన్నారు.

'వెంటిలేటర్‌పై కాంగ్రెస్.. తెలంగాణలోనూ సీమాధి కట్టండి!' అమిత్ షా సంచలన వ్యాఖ్యలు

కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు కార్యకర్తలకు పిలుపు

నవంబర్ 02 (స్టేట్ బ్యూరో):
కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా క్రమంగా బలహీనపడుతోందని, వెంటిలేటర్‌పై ఉన్న ఆ పార్టీ బీజేపీతో పోటీ పడలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆబిడ్స్‌లో నిర్వహించిన 'లోక్‌తంత్ర బచావో – అరాచకతా హఠావో' మహా పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నిజాం కాలేజీ వద్ద జరిగిన సభలో బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్‌ను తెలంగాణ నుంచి కూడా సమూలంగా తొలగించి, వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని అమిత్ షా ఆరోపించారు. 13 కోట్ల ఓట్లు తొలగించారన్న ఆరోపణలను ప్రస్తావిస్తూ.. వారిలో వలస వెళ్లినవారు, మరణించినవారు, డూప్లికేట్ ఓటర్లు, చొరబాటుదారులు ఉన్నారని వివరించారు. దేశ పౌరులకు మాత్రమే ఓటు



హక్కు ఉండేలా ఈ ప్రక్రియకు బీజేపీ కార్యకర్తలు మద్దతుగా నిలవాలని కోరారు.ఈవీఎంలపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను కూడా అమిత్ షా తప్పుబట్టారు. ఎన్నికల్లో గెలిచినప్పుడు ప్రజల వల్ల గెలిచామని, ఓడినప్పుడు ఈవీఎంలపై నిందలు వేస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని, రాష్ట్రంలో 'ఆర్ఆర్ ట్యాక్స్' పేరుతో అవినీతి జరుగుతోందని ఆరోపించారు. మోదీ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని



పేర్కొంటూ, వచ్చే ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు కే. లక్ష్మణ్, డీకే అరుణ, ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ విదేశీ శక్తుల చేతిలో కీలుబొమ్మ..

దేశాన్ని అస్థిరపరిచే కుట్ర: నితిన్ నబిన్

బీహార్ సభలో కాంగ్రెస్ అగ్రనేతపై బీజేపీ జాతీయ అధ్యక్షుడి తీవ్ర ఆరోపణలు.. ఈవీఎంలపై విపక్షాల విమర్శలకూ కౌంటర్

నవంబర్ 02,
సెంట్రల్ డెస్క్:
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తీవ్ర ఆరోపణలు చేశారు. దేశంలో అస్థిరత, అరాచకం సృష్టించేందుకు విదేశీ శక్తులు రాహుల్ గాంధీని పావుగా ఉపయోగించుకుంటున్నాయని విమర్శించారు. సోమవారం బీహార్‌లోని భాగల్‌పూర్‌లో నిర్వహించిన 'లోక్‌తంత్ర బచావో – అరాజకతా హఠావో' ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. విదేశీ శక్తుల మద్దతుతో ప్రతిపక్షాలు ప్రజాస్వామ్యాన్ని అడ్డం పెట్టుకుని కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై విపక్షాలు అనవసర వివాదాలు సృష్టిస్తున్నాయని నబిన్ విమర్శించారు. క్షేత్రస్థాయిలో సరైన అభ్యంతరాలు నమోదు చేసే సామర్థ్యం లేకపోవడంతోనే ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. దేశం రాజ్యాంగబద్ధంగా నడుస్తోందన్న విషయాన్ని రాహుల్ గాంధీ గుర్తుంచుకోవాలని వ్యాఖ్యానించారు.ఎన్నికల్లో గెలిచినప్పుడు ప్రజల తీర్పుగా స్వీకరిస్తూ, ఓడిపోయినప్పుడు ఎన్నికల సంఘం, ఈవీఎంలపై నిందలు వేయడం ప్రతిపక్షాలకు అలవాటుగా



మారిందని నితిన్ నబిన్ మండిపడ్డారు. 2014లో అవినీతి, కుంభకోణాల కారణంగానే ప్రజలు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వాన్ని తిరస్కరించారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో బలం కోల్పోతున్న విపక్షాలకు రాజకీయ భవిష్యత్తు లేదని వ్యాఖ్యానించారు.

మయన్మార్‌లో సైనిక వైమానిక దాడులు.. నవజాత శిశువుతో సహా 15 మంది మృతి!

నవంబర్ 02:
ఆసియా దేశమైన మయన్మార్‌లో సైనిక వైమానిక దాడులు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. వారాంతంలో పలు ప్రాంతాల్లో జరిగిన దాడుల్లో కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో వారం రోజుల వయసున్న పసికందుతో పాటు ముగ్గురు విద్యార్థులు కూడా ఉన్నారు. ఈ ఘటనలో మరో 32 మంది గాయపడినట్లు స్థానిక వర్గాలు, సహాయక సంస్థలు వెల్లడించాయి.పశ్చిమ రఖైన్ రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాల్లో జరిగిన దాడుల్లో కనీసం 12 మంది మరణించగా, 32 మంది గాయపడ్డారు. మ్రౌక్-యూ ప్రాంతంలోని తాత్కాలిక వైద్య కేంద్రం, ప్రసూతి వార్డుపై జరిగిన దాడిలో నవజాత శిశువుతో పాటు ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు సహాయక కార్యకర్తలు తెలిపారు. మరోవైపు కయా రాష్ట్రంలోని లోయికావ్ ప్రాంతంలో పాఠశాలపై జరిగిన వైమానిక దాడిలో ముగ్గురు విద్యార్థులు మరణించగా, ఐదుగురు గాయపడ్డారు. 2021లో సైనిక తిరుగుబాటు అనంతరం మయన్మార్‌లో అంతర్గత ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం ఈ సంఘర్షణల్లో ఇప్పటివరకు లక్ష మందికి పైగా మరణించగా, 35 లక్షల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. పాఠశాలలు, వైద్య కేంద్రాలపై




దాడులు జరగడంపై అంతర్జాతీయంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



భారత్‌తో వాణిజ్య బంధం కట్.. పాకిస్తాన్‌కు రూ.3.50 లక్షల కోట్ల బిగ్ షాక్

ఐదేళ్లలో 40 బిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం.. ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు పునరుద్ధరించాలని పాకిస్తాన్ వ్యాపార వర్గాల విజ్ఞప్తి

నవంబర్ 02, సెంట్రల్ డెస్క్:
భారత్‌తో వాణిజ్య సంబంధాలు నిలిచిపోవడంతో గత ఐదేళ్లలో పాకిస్తాన్ సుమారు 40 బిలియన్ డాలర్లు (రూ. 3.50 లక్షల కోట్లు) నష్టపోయినట్లు పాకిస్తాన్-ఇండియా బిజినెస్ కౌన్సిల్ ఛైర్మన్ నూర్ మహ్మద్ కసూరి వెల్లడించారు. పుల్వామా ఉగ్రదాడి అనంతరం భారత్‌తో ఆర్థిక, వాణిజ్య కార్యకలాపాలు నిలిచిపోవడం ఈ నష్టానికి ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు.బిజినెస్ అడ్వకసీ గ్రూప్ సమావేశంలో మాట్లాడిన కసూరి.. భారత్ నుంచి దిగుమతులు నిలిచిపోవడంతో పాకిస్తాన్ పరిశ్రమలు అవసరమైన ముడిసరుకుల కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. సుదూర ప్రాంతాల నుంచి సరుకులు రవాణా చేయడం వల్ల రవాణా ఖర్చులు, డెలివరీ సమయం పెరిగాయని వివరించారు. గతంలో భారతదేశం నుంచి ఔషధ తయారీకి అవసరమైన ముడిసరుకులు దిగుమతి చేసుకునేవారని, నేరుగా కొనుగోలు చేస్తే ఏటా 2 నుంచి 3 బిలియన్ డాలర్లు ఆదా అయ్యే అవకాశం ఉందని తెలిపారు.పత్తి, చక్కెర, ఎరువులు, సిమెంట్, ఇనుము, కూరగాయలు, భారీ యంత్రాల దిగుమతులపైనా అదనపు భారం పడుతోందని కసూరి పేర్కొన్నారు. భారత్‌తో ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను పునరుద్ధరిస్తే పారిశ్రామిక రంగంతో పాటు పర్యాటకం, పెట్టుబడులకు కూడా అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.



హోర్ముజ్ జలసంధిని తెరిచేందుకు ఇరాన్ కీలక ప్రతిపాదన.. అమెరికాతో చర్చలకు సిద్ధం!

నవంబర్ 02:
పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరదించేందుకు ఇరాన్ కీలక ప్రతిపాదనను ముందుకు తీసుకొచ్చింది. అమెరికా తమ డిమాండ్లకు అంగీకరిస్తే రెండు రోజుల్లోనే వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు, అణు చర్చలను పునఃప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది.ఇరాన్ ప్రతిపాదనలో భాగంగా తమ ఓడరేవులపై అమెరికా విధించిన దిగ్బంధాన్ని ఎత్తివేయడం, ఇరాన్ చమురుపై ఆంక్షలను తొలగించడం, లెబనాన్‌లోనూ కాల్పుల విరమణ అమలు చేయడం వంటి అంశాలను పేర్కొన్నట్లు సమాచారం. ఒమన్‌తో అంగీకరించిన మార్గంలో నౌకలు ప్రయాణించేలా పర్యవేక్షిస్తామని ఇరాన్ వెల్లడించింది.అయితే ఈ ప్రతిపాదనపై అమెరికా నుంచి ఇంకా అంగీకారం వెలువడలేదు. ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ తాజా ప్రకటన అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.



స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం.. 69 మంది మృతి.. పలువురు విదేశీయులు కూడా బలి!

నవంబర్ 02:
స్పెయిన్‌లో చోటుచేసుకున్న ఘోర రైలు ప్రమాదం యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 69 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో స్పెయిన్ పౌరులతో పాటు అమెరికా, జపాన్, కెనడా దేశాలకు చెందిన వారు కూడా ఉన్నట్లు గుర్తించారు.ఈ ప్రమాదం యూరప్‌లో ఈ శతాబ్దంలో చోటుచేసుకున్న అత్యంత ఘోరమైన రైలు ప్రమాదాల్లో ఒకటిగా నిలిచింది. మృతుల్లో 54 మంది స్పెయిన్ పౌరులని, ఇతర దేశాలకు చెందిన పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయారని అధికారులు వెల్లడించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు.ఈ ఘటనతో మృతుల కుటుంబాల్లో విషాదం నెలకొనగా, ప్రమాదానికి గల కారణాలు, భద్రతా ప్రమాణాలపై అంతర్జాతీయంగా చర్చ మొదలైంది.



48 ప్రభుత్వ స్కూళ్లను దత్తత తీసుకున్న మంచు లక్ష్మి

ప్రముఖ సినీ నటి, సామాజిక కార్యకర్త మంచు లక్ష్మి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నడుం బిగించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నట్లు ఆమె తెలిపారు. తన 'టీచ్ ఫర్ చేంజ్' స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని 48 ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్నట్లు ప్రకటించారు.ఈరోజు సంగారెడ్డి జిల్లాలో పర్యటించిన మంచు లక్ష్మి... చౌటకూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ 'టీచ్ ఫర్ చేంజ్' ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన లక్ష్మి... గ్రామీణ విద్యార్థుల కోసం అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు.దత్తత తీసుకున్న పాఠశాలల్లో స్మార్ట్ ఎల్ఈడీ టీవీలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ఇతర మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు ఆమె వివరించారు. నాణ్యమైన విద్య ద్వారానే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని, అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు తనవంతు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.